హదీసు 30 الحديث

# ధార్మిక హద్దుల్లో ఉండాలి

**عَنْ أَبِي ثَعْلَبَةَ الْخُشَنِيِّ جُرْثُومِ بن نَاشِر (رضي الله عنه) عَنْ النَّبِي (صلى الله عليه وسلم) قَال: "إنَّ اللَّهَ تَعَالَى فَرَضَ فَرَائِضَ فَلَا تُضَيِّعُوهَا، وَحَدَّ حُدُودًا فَلَا تَعْتَدُوهَا، وَحَرَّمَ أَشْيَاءَ فَلَا تَنْتَهِكُوهَا، وَسَكَتَ عَنْ أَشْيَاءَ رَحْمَةً لَكُمْ مِنْ غَيْرِ نِسْيَانٍ فَلَا تَبْحَثُوا عَنْهَا".**

حَدِيثٌ حَسَنٌ، رَوَاهُ الدَّارَقُطْنِيُّ [٤/١٨٤]، وَغَيْرُهُ.

## పదాల విశ్లేషణ

**فَرْضٌ** 'ఫరజున్' :
(ఏక) : (బహు) 'ఫరాయిజు' **فَرَائِضُ**
విధి చేయబడిన, విధిపరమైన.

**فَلَا تُضَيِّعُوْهَا**
'ఫలా తుజయ్యివూహా ' :
దాన్ని వ్యర్ధము చేయకు/ చేయకండి, పాడు చేయకు / చేయకండి.

**وَضَعَ** 'వజఅ' :
(క్రియ) : వ్యర్థము చాసాడు, పాడు చేసాడు.

**حَدَّ حُدُوْد** 'హద్ద హుదూద్' :
ఆదేశాలు ఇచ్చాడు.

**فَلَا تَعْتَدُوْهَا**
'ఫలా తఅ్తదూహా ' :
దాని హద్దు మీరకు/ మీరకండి.

**يَعْتَدُ** 'యఅ్తద్దు' :
(క్రియ) : హద్దు మీరుతున్నాడు

**وَ سَكَتَ عَنْ أَشْيَاءِ**
'వ సకత అన్ అష్యాయి' :
దాని పట్ల ఏ ఆదేశం ఇవ్వబడలేదు.

**سَكَتَ** 'సకత' :
(క్రియ) : మౌనంగా వున్నాడు, మౌనం పాటించాడు.

**فَلَا تَبْحَثُوْا** 'ఫలా తబ్హసూ' :
అన్వేషించకు.

**تَبْحَثْ** 'తబ్హస' :
(క్రియ) : అన్వేషించాడు.

## అనువాదం

హజ్రత్ అబూ సత్‌లబ ఖుషనీ జుర్‌సూమ్ బిన్ నాషిర్ (ﷺ) కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఇలా ప్రభోదించారు: అల్లాహ్ కొన్నింటిని విధులుగా చేశాడు. వాటిని వృధా చేయకండి. మరికొన్ని హద్దులు నిర్ణయించాడు. వాటిని ఉల్లంఘించ కండి. ఇంకొన్నిటిని నిషిద్ధం చేశాడు. మీరు వాటికి పాల్పడకండి. మరి కొన్ని విష యాల గురించి మౌనం పాటించాడు మర్చిపోకుండా, అది మీకు కారుణ్యము. కనుక మీరు వాటిని అన్వేషించకండి".

---

పుస్తక సూచనలు

దార్ ఖుత్నీ (హసన్)-4/184.
తెలుగు రియాజుస్సాలిహీన్ – 2, పేజి 826, హ1834.

## హదీసు ప్రయోజనాలు

1. ప్రవక్త (ﷺ) యొక్క ఉత్తమ బోధన, పేర్కొనబడిన హదీసులో విషయాలను చాలా చక్కగా విభజించి విడమరిచి చెప్పారు.
2. అల్లాహ్ ముస్లిం పై ఏవైతే **'హరాం'** చేసాడో దాన్ని వదిలివేయాలి.
3. అల్లాహ్ యొక్క ఆదేశాలను హత్తుకుపోవాలి.
4. అల్లాహ్ మౌనం పాటించాడు అని చెప్పడం జరిగింది. ఇది ఆయన యొక్క పరిపూర్ణతలోనిది. ఆయన తలచుకుంటే మాట్లాడుతాడు. తలచుకుంటే మాట్లాడడు.
5. అల్లాహ్ దేని పట్ల అయితే మౌనం వహించాడో అది క్షమించబడింది.
6. మతిమరుపు అనేది అల్లాహ్‌కి అతీతం. ఇది ఆయన పరిపూర్ణమైన జ్ఞానమునకు నిదర్శనం.

## హదీసు ఉల్లేఖులు

**హజ్రత్ అబూ సత్‌లబ ఖుషనీ జుర్‌సూమ్ బిన్ నాషిర్ (రజి) :**

వీరు ప్రవక్త (ﷺ) యొక్క సహాబీ. 'కున్నియత్' అబూ సత్‌లబ. వీరు తన 'కున్నియత్' తోనే ప్రముఖులయ్యారు. వీరి పేరులో బేధాభిప్రాయం వుంది. కొందరు వారిని 'జుర్‌హమ్ బిన్ నాషిబ్', మరికొందరు 'ఇబ్నె నాషిమ్', మరి కొందరు 'ఇబ్నుల్ అషర్', మరి కొందరు 'ఇబ్నె అమ్ర్', ఇంకొందరు 'జుర్‌సూమ్ బిన్ నాషిర్' అని పేర్కుటుంన్నారు. 'ఖుజాఅ' తెగలోని ఒక కొమ్మ 'ఖషీన్'తో అంటగడుతున్నారు. 'హుదేబియహ్' మరియు 'బైతె రిజ్వాన్' సందర్బములో పాల్గొనియున్నారు. 'ముఆవియహ్ ఖిలాఫత్'లోని తొలి దశల్లో లేదా75వ హి.శ.లో మరణించారు. ప్రవక్త (ﷺ) వారితో 40 హదీసులు ఉల్లేఖించియున్నారు.

(రి.సా. ఉర్దు-2,పేజి:98)